నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
సోమవారం 04 నవంబర్ 2024 : పేజీలు 8



## జిల్లా ఇన్చార్జ్ మంత్రి దృష్టికి పలు సమస్యలు తీసుకువెళ్లిన చమర్తి





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ నేడు అన్నమయ్య జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి రాజంపేటకు సంబంధించి ప్రధాన సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు ఇంచార్జ్ మంత్రిని కోరారు. అన్నమయ్య ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంత రైతుల ఆశలు చిగురించేలా చర్యలు చేపట్టా లని ఆయన కోరారు. రాజంపేటకు సంబంధించి అభి వృద్ధి విషయంలో పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించాలని కనివిని ఎరుగని రీతిలో రాజంపేటలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, గాలేరు నగిరి కాలువలను త్వరితగతిన పూర్తి చేస్తే ఇక్కడ ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని రోడ్లు రైలు విమాన రవాణాకి అనుగుణంగా ఉన్న రాజంపేట పై ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా కేంద్రం ఏర్పాటు దిశగా కూడా అడుగులు వేయాలని ఆయన కోరారు.

### జిల్లా ఇంఛార్జి మంత్రికి
## స్వాగతం పలికిన శ్రీరామ్ చినబాబు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశానికి విచ్చేసిన ఇంఛార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన బాబు రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు,పంతగాని నరసింహ ప్రసాద్,దాసిరిపల్లె జయచంద్రా రెడ్డిలతో కలిసి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తొలి జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం చక్కగా జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లా అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణను ఆయన వివరించడం జరిగిందన్నారు.జిల్లాలోని అన్ని నియోజక వర్గాల అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తామని,తద్వారా మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో జిల్లాను అభివృద్ధిలో అగ్రపథాన నిలుపుదామని ఆయన పిలుపునిచ్చారన్నారు. ఈ సమావేశం కలెక్టర్ శ్రీధర్ చామకూరి,ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి


### జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి





- **అన్నమయ్య జిల్లాలో ఇసుక పాలసీ విజయవంతం**
- **సంపద సృష్టించడమే ప్రభుత్వ ధ్యేయం**
- **అన్నమయ్య జిల్లాను మోడల్ జిల్లాగా తీర్చిదిద్దుతాం**
- **మదనపల్లెలో భూ కుంభకోణంపై వేగంగా చర్యలు**
- **పింఛన్ల పంపిణీలో అన్నమయ్య జిల్లా మొదటి స్థానం**

రాయచోటి ప్రతినిది, మేజర్ న్యూస్ : జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రవాణా యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడ రఘు నాథరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, జే సి ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో మధుసూదన్ రావు, ఆర్డీఓలు శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నిరంతరం సమీక్షిస్తూనే ఉన్నానని తెలిపారు. ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీలో అన్నమయ్య జిల్లా 4లో

# అదట్ట.. ఇదిట్ట.. ఇట్టయితే ఎట్టా ?




**అన్నమయ్య ప్రతినిధి, మేజర్ న్యూస్**

పక్కన ఉన్న చిత్రాల్లో మొదటిది రాజంపేట మండలం తాళ్లపాక విలేజ్ మ్యాపు, రెండోది దానికి సంబంధించిన ఇస్రో భువన్ మ్యాపు. ఇందులో ముఖ్యంగా మూడు సర్వే నెంబర్ల గురించి మాత్రమే మాట్లాడుకుందాం. అవి 1080, 1082, 1085. ఈ మూడు సర్వే నెంబర్లలోనూ తాళ్లపాక చెరువుంది(అడ్డగీతలు). అయితే 1080,1082లు చెరువు తొట్టిలయ్యాయి. 1085 ఇంజినీరింగ్ కాలేజ్ అయింది. తర్వాత అటానమస్ అయింది. అంతేనా ఇప్పుడు యూనివర్శిటీ కూడా అయిపోయింది. రెండు దశాబ్దాల్లో ఏ ఒక్క అధికారి కూడా చెరువును రక్షించాలని అనుకోలేదు. అలాగే ఏ అధికారీ ఇది చెరువులో ఉంది కదా అలాగే వదిలేస్తే పోతాదిలే "ఉద్ధరించడం" ఎందుకు అనుకోలేదు. చిత్తకార్తె కుక్కల్లెక్క పోటీపడి వాళ్ల పనులు చేసి పెట్టారు. ఫలితంగా కాలేజికి 7లో

# నరకపు దారులు....!

### అడుక్కో గుంతా...ప్రజల ప్రాణాలు గాల్లో...!
### ప్రజల బతుకులు మార్చేస్తున్న రోడ్లు



వార్త 8లో

# అయ్యప్ప స్వాములకు అన్నదానం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో కొలువై ఉన్న శ్రీమిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాలను చంద్రాయుడు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా అన్నదాతలకు వేద పండితులు మిట్ట మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందుకుని, అన్నదాతలు స్వయంగా అయ్యప్ప స్వాములకు భోజన కార్యక్రమాలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ కార్తీక మాసము సోమవారము అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం భగవంతుడు కల్పించిన సంకల్పమేనని భావించడం జరుగుతుందని, తన వంతు సహకారంగా స్వాములకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం సంతోషాన్ని కలిగిస్తోందని, ప్రతి ఒక్కరిని భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అన్నదాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గోపవరం బస్‌స్టాండ్ ఆవరణలోని ముళ్ల పొదలను శుభ్రపరచిన బద్వేలు రూరల్ పోలీసులు



గోపవరం, మేజర్ న్యూస్: బద్వేల్ నెల్లూరు రహదారి పై ఉన్న బస్ స్టాండ్‌ను 15 సం.ల క్రితం నిర్మించారు. వినియోగంలో లేకపోవడంతో చుట్టూ ముళ్ల పొదలు పెరిగాయి. దీంతో అసాంఘిక కార్యక్రమాలకు, బహిరంగ మద్య పానానికి అడ్డాగా మారింది. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు బద్వేలు రూరల్ సి.ఐ నాగభూషణం ఆధ్వర్యంలో గోపవరం ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది జె.సి.బి తో ముళ్ల పొదలు తొలగించడంతో బస్ స్టాండ్ ప్రాంగణం సుందరంగా తయారయింది. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పోలీసుల చొరవ, కృషిని అభినందించారు.

# గ్యాస్ లోడు లారీ బోల్తా



వేంపల్లె మేజర్‌న్యూస్: గ్యాస్ లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. డ్రైవర్ నిద్రమత్తే అందుకు కారణం! వేంపల్లె పట్టణ శివారులోని ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం వద్ద ఆదివారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అనంతపురం నుంచి హెచ్.పి గ్యాస్ లోడుతో లారీ లక్కిరెడ్డిపల్లికీ వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. గ్యాస్ లారీ కావడంతో గ్యాస్ లీకై ఏదైనా ప్రమాదం జరుగుతుందోనని సమీపంలో నివాసముంటున్న ప్రజలు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక అధికారులు ఘటన స్థలం వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం గ్యాస్ సిలిండర్లను వేరే వాహనంలో చేర్చి అక్కడి నుంచి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చెన్నకేశవను ప్రభుత్వం ఆదుకోవాలి



గోపవరం, మేజర్‌న్యూస్: కడప జిల్లా బద్వేల్ గోపవరం మండలం, పెద్ద గోపవరం గ్రామానికి చెందిన కోడూరు చెన్నకేశవ (26) అన్నమయ్య జిల్లా సంబేపల్లె వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన ఆదివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో జరిగినట్లు తెలుస్తుంది. ఇతను వృత్తి రీత్యా బద్వేల్‌లోని కృష్ణ కాంప్లెక్స్ ఓ బార్బర్ షాప్ లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య, 6 నెలల పాప ఉన్నారు. మృతుడు. పీలేరు బంధువుల ఇంటికి వెళ్లి తీరిగి వస్తుండగా, ఎదురుగా వస్తున్న బోలెరో వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతినికి అమ్మతో పాటు,మతిస్థిమితం లేని అన్న వున్నారు.ఇతని మరణ వార్త వినడంతో ఆ కుటుంబం బోరున విలపిస్తున్నారు. అంతే కాకుండా ఇక నుంచి మాకు దిక్కు ఎవరని అంటున్నారు. దయచేసి ఈ విషయాన్ని ప్రభుత్వం వారు గమనించి ఆ కుటుంభానికి తగిన సాయం చేయమని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## సేవతోనే మానవ జీవితానికి సార్థకత

### సామాజిక సేవకురాలు జి. సుజాత



కాశినాయన, మేజర్‌న్యూస్ : సమాజానికి సేవచేయడం వల్లనే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని తిరుపతికి చెందిన సామాజిక సేవకురాలు జి. సుజాత పేర్కొన్నారు.మండల పరిధిలోని ఓబుళాపురం దగ్గర సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానం సేవాశ్రమము నందు అవసానదశలో ఉండి తమ పనులు తామ చేసుకోలేని అభాగ్యుల కొరకు నిర్మించిన ప్రత్యేక గదులను సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా జి. సుజాత మాట్లాడుతూ సమాజంలో తమ పనులు తాము చేసుకోగలిగిన వారికి చేయూతను అందించడంతో పాటు అవసాన దశలో తమ పనులు తాము చేసుకోలేని అభాగ్యులకు ఆశ్రయం కల్పించి సేవలు చేయడం భగవంతుని సేవ చేయడంతో సమానమని, వివేకానంద సేవాశ్రమంలో అలాంటి సేవలు చేయుటకై నిర్మించిన గదులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. చిన్న వయసులోనే గొప్ప సేవ చేస్తున్న యువకుడు, సేవాశ్రమ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డిని అభినందించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సత్కారించారు. గదుల నిర్మాణానికి సహకరించిన దాతలకు రామకృష్ణా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చెముదూరి వీరాస్వామి, రిటైర్డ్ సైనికుడు బాలుడు, వివేకానంద ఫౌండేషన్ వాలెంటీర్స్ శ్రావణి, గురుమూర్తి, షణ్ముఖ మూర్తి, సాత్విక మూర్తి ఆశ్రమమునందలి అవ్వాతాతలు పాల్గొన్నారు.

## పెన్నా నది తీరన గుర్తుతెలియని శవం



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్ : జమ్మల మడుగుటౌన్ దిగువపట్నం కాలని దగ్గర బి యస్ కొం డయ్య పొలము గట్టున పెన్నానది నందు ఒక గుర్తు తెలియని మగ శవము బట్ట తల ఉండి సుమారు 45 సం వత్సరాలు నుండి 50 సంవత్సరాలు వయస్సు ఉండును, మృతుడు నలుపురంగు కాటన్ ప్యాంటు, బ్లూ కలర్ గళ్ళ చొక్క వేసుకుని ఉండి కుళ్లిపోయే స్థితిలో ఉండినాడు. కనుక గత మూడు మరియు నాలుగు రోజుల క్రిందట ఇంటినుండి ఎవరైనా కనిపించకుండా పోయిన వ్యక్తి ఆచూకి గురించి పైన తెలిపిన ఆనవాళ్ళు తెలిసిన ఎడల జమ్మలమడుగు అర్బన్ పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని కోరారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని మైత్రి లేఔట్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ వద్ద అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృత దేహం లభ్యం కావడం చోటు చేసుకుంది. మృతి చెందిన వ్యక్తి రక్త గాయాలు ఉండడంతో హత్యా? లేక ఆత్మహత్య? లేక ప్రమాదమా? అనేది అనుమానాస్పదంగా ఉందని, సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి సీఐ జీవన్ గంగానాథ్ బాబు ఎస్సై నారాయణ పోలీస్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించి మృతుడి చావుపట్ల అన్ని విధాలుగా సమాచారాన్ని తేల్చే పనిలో ఉన్న ఉన్నామని తెలియజేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమాస్టర్ నిర్వహించేందుకు తరలించారు.


## నాటి మొక్కలు నేటి సమాజానికి ఆక్సిజన్ లాంటివి

### బద్వేలు అర్బన్ సీఐ రాజగోపాల్




బద్వేలు, మేజర్‌న్యూస్ : యువత నాటే మొక్కలు నేటి సమాజానికి ఆక్సిజన్ లాంటివని ప్రజలకు ఆరోగ్య కరమని బద్వేల్ అర్బన్ సిఐ రాజగోపాల్ యాదవ్ తెలిపారు. డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకత్వం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని బద్వేలు అర్బన్ సీఐ రాజగోపాల్ పేర్కొన్నారు. డివైఎఫ్ఐ ఆవిర్భవించి 44 సంవత్సరాలు సందర్భంగా బద్వేలు పట్టణంలోని సుందరయ్య కాలనీలో ఆదివారం 44 మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ రాజగోపాల్, యూటీఎఫ్ జిల్లాఅధ్యక్షులు మాదన విజయ కుమార్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం కాలుష్యం పెరిగి వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటితే వందల మందికి ఆక్సిజన్ అందించి పర్యావరణాన్ని కాపాడు తుందన్నారు. డివైఎఫ్ఐ అంటే యువత కోసం పోరాటాలు నిర్వహించడమే కాకుండా ఇటు వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలలో యువతను పాలు పంచుకునే విధంగా మరిన్ని సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని డివైఎఫ్ఐ నాయకులను కోరుతున్నామన్నారు. అలాగే నేటి యువత డ్రగ్స్,గంజాయి లాంటి మత్తు పదార్థాలకు,మాదక ద్రవ్యా లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత నేటి సమాజానికి మంచి చేసే విధంగా వుండాలన్నారు. డివైఎఫ్ఐ యువజన సంఘం వారు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియంచిన్ని మాట్లాడుతూ డివైఎఫ్ఐ యువజన సంఘం పోరాటాలు, ఆందోళనలు నిర్వహించడమే కాదని సామాజిక, సేవా కార్యక్రమాలు వంటివి కూడా నిర్వహిస్తూ యువతను చైతన్య వంతులను చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్.కె ఆదిల్ బద్వేల్ రూరల్ కార్యదర్శి బాలగురయ్య, మహిళా కో కన్వీనర్ ఎస్ కే ఫాతిమా, నాగేశ్వరి పట్టణ నాయకులు యువరాజ్, ఖలీల్,నాగేంద్ర, సురేష్,మాఫిర్, ప్రసాద్ మరియు డివైఎఫ్ఐ సుంద రయ్య కాలనీ కమిటీలు సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన చింతల శకం, ఇక నల్లారికు పల్లేరుపై బండి నడకే




పీలేరు మేజర్ న్యూస్ పీలేరు నియోజకవర్గంలో మాజీ శాసన సభ్యుడు చింతల రామచంద్రారెడ్డి శకం ముగిసినట్లే ప్రస్తుత శాసనసభ్యుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు ఇక పల్లేరుపై బండి నడకే. చింతల తండ్రి చింతల సురేందర్ రెడ్డి నెలరోజులపాటు అప్కారి శాఖ మంత్రిగా ఉన్నారు. నల్లారి తండ్రి నల్లారి అమర్నాథ్ రెడ్డి ఐదు సంవత్స రాలు సహకార శాఖ మంత్రిగా ఉన్నారు. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ రెండు కుటుంబాలకు 1952 నుండి ఇప్పటి వరకు రాజకీయ చరిత్ర ఉంది చింతల నాలుగు పర్యాయాలు అధికారం లో ఉండగా నల్లారి వారు ఆరు పర్యాయాలు అధికారంలో ఉన్నారు. 2014 నుండి 2019 వరకు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి పాలనలో పుంగునూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దయతో చింతల శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 2019 నుండి 2024 వరకు కూడా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దయ దాక్షిణ్యాలతో మళ్లీ శాసనసభ్యుడు అయ్యాడు ఈ పది సంవత్సరాల పాలనలో ఆయన చేసిన అభివృద్ధి పనులు అంటూ ఏమీ లేవు. పెద్దిరెడ్డికు ఎంపీ మిథున్ రెడ్డి కు రబ్బర్ స్టాంపు లాగా ఉన్నారు. ఈ విషయం నియోజకవర్గం లోని వారందరికీ తెలిసిందే చింతలకు ఒక కుమారుడు ఉన్నారు. ఆయన రాజకీయాలపై పెద్దగా చొరవ చూపలేదు. గత ఐదు సంవత్సరాల పాలనలో సుమారు 1000 కోట్ల రూపాయల భూ కుంభకోణాలు ఇసుక మన్ను దోపిడీ జరిగింది. ఈ విషయం చింతలకు తెలిసిన పట్టించుకోలేదు ఈ దోపిడీని చూసిన నల్లారి నడుం బిగించారు. జిల్లా అధికారులకు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. అధికారులు వచ్చి తనిఖీ చేసి భూ కుంభకోణం నిజమేనని తేల్చారు. మూడు నెలలకు మునుపు జరిగిన ఎంపీ ఎమ్మెల్యేల ఎన్నికలలో వైసిపి 25 స్థానాలకు నాలుగు స్థానాలు ,175 ఎమ్మెల్యే స్థానాలకు 11 స్థానాలే వచ్చాయి. 10 సంవత్సరాలకు మునుపు కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు ఇంచార్జిగా ఉంటూ రూపు రేఖలు మార్చి వేశారు. వేలకోట్ల రూపాయలతో ప్రతి గ్రామానికి సిసి రోడ్లు మురికి కాలువలు విద్యుత్ దీపాల నిర్మాణం కల్పించారు. కలికిరిలో మన రాష్ట్రంలో ఏ జిల్లాలో లేనివిధంగా సైనిక్ స్కూల్ జెఎన్టియుసి ఏర్పాటు చేశారు పీలేరు త్వరలో మున్సిపాలిటీ కానుంది. ఈ నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రభుత్వపరంగా నిధులు కొరత ఉండదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధుల విషయంలో ఎంత సహాయమైనా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రాగల 10 సంవత్సరాల పాలనలో కిషోర్ కుమార్ రెడ్డి కు పల్లేరుపై బండి నడకే అతని మాటలకు అభివృద్ధి పనులకు చంద్రబాబు ఎలాంటి అభ్యంతరం చెప్పరు.

## టిటిడి బోర్డు మెంబరుగా వైద్యం శాంతారాం ఎంపిక శుభపరిణామం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : టీటీడీ పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం ను కుప్పంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయి బ్రాహ్మణ సాధికారిక సమితి సభ్యులు టీటీడీలో నాయి బ్రాహ్మణలకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు మంగళప్రభాకర్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతకుంట కేశవులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు భజంత్రి సుబ్రహ్మణ్యంలు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా పాలక మండలి సభ్యులుగా నియమిస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి చంద్రబాబు నాయుడు టీటీడీ పాలక మండలి సభ్యులుగా వైద్యం శాంతారాం నియమితులైన సందర్భంగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ సోదరులందరూ హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కోసం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు అహర్నిశల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు మనోహర్, పాండు, రామకృష్ణ, సూర్యనారాయణ, కొక్కంటి సుబ్రహ్మణ్యం, పంజాని చెన్నకేశవ, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## మహా శివునికి కార్తీక పౌర్ణమి దీపోత్సవం



తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ తంబళ్ల పల్లె మండల కేంద్రం సమీపంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో మహా శివునికి కార్తీకమాసం దీపోత్సవం కార్యక్రమాన్ని మహిళాభక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం భక్తులు మహా శివునికి ప్రత్యేక పుష్పాలం కరణ, అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించి అనంతరం దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలోని వీరభద్ర స్వామి, వినాయక స్వామి, గౌరీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా మహిళాభక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆలయ ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండకిట్టలు భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## అనుచిత పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- టూ టౌన్ పోలీసులకు పిర్యాదు : జంగాల శివరాం రాయల్**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎక్స్ (ట్విట్టర్), ఫేస్‌బుక్ లలో రెడ్డి గారి అమ్మాయి పేరుతో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కుమార్తెలపై అసభ్య పదాలతో పోస్టు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని జన సేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రదాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్ డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో అసభ్యకరమైన రాతల్ని సోషల్ మీడియాలో పెట్టి ప్రజా స్వామ్యాన్ని భ్రష్టుపట్టించి ప్రజల చీత్కారానికి గురైన వైసిపి వారు తమ తప్పు దిద్దు బాటు చేసుకోకుండా తిరిగి అదే తప్పులు చేయడం శోచనీయమన్నారు.రెడ్డి గారి అమ్మాయి పేరుతో ఎక్స్,ఫేస్‌బుక్‌లలో అసభ్య ప్రచారంపై మండి పడ్డారు. కూటమి ప్రభుత్వంపై, జనసేన పార్టీపై అడ్డగోలుగా పోస్టులు పెట్టే వారిపై చట్టప్రకారంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.జంగాల శివరామ్ రాయల్ ఫిర్యాదు మేరకు 262/2024 యు/ఎస్ 352,353(1)(సి),353(2),79 బిఎన్ఎస్ కింద నమోదు చేయడం జరిగిందని ఎస్.ఐ తెలిపారు.

## శివాలయంలో అంగరంగ వైభవంగా ఆకాశదీపం



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ రైల్వే కోడూరు స్థానిక శివాలయంలో ఈరోజు సాయంత్రం 6:30 గంటలకు కార్తీకమాస సందర్భంగా ప్రతిరోజు శివాలయంలో ప్రదోషకాలంలో ధ్వజస్తంభం పైన ఆకాశదీపాన్ని ప్రజ్వలింప చేశారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉండే భక్తులు హాజరై ఆకాశ దీపంలో ఒత్తులు నువ్వులనూనెను సమర్పించి భుజంగేశ్వర స్వామిని ఆకాశ దీపాన్ని దర్శించుకుని పునీతులవుతూ ఉంటారు. కార్తీక మాసంలో శివుడికి ఎంతో ప్రీతిపాత్రమేనని ఆలయ అర్చకులు యోగేశ్వర శర్మ తెలిపారు.

## మిట్స్ కళాశాలతో ఆల్గేన్ ఎలక్ట్రానిక్స్ అవగాహన ఒప్పందం



కురబలకోట, మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగము వారు ఆల్గేన్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్,కళ్లకురిచి,తమిళనాడుతో ఆదివారం అవగాహన ఒప్పందం చేసు కున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. విద్యా సంస్థలు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడం,విద్యార్థులను ఆచరణాత్మక నైపుణ్యా లతో సన్నద్ధం చేయడం,పరిశోధనా కార్యక్రమాలను పెంపొందించడం ఇందు లో ముఖ్యమైన అంశాలని ఆయన అన్నారు. సమర్థవంతమైన సోలార్ (ఎల్.ఈ.డి) లైట్లుదాని ఇంటెలిజెంట్ కంట్రోలర్ షేరింగ్ రంగంలో ఎంఓయూ కింద ఆల్గేన్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎలక్ట్రానిక్స్ పునరుత్పాదక శక్తి రంగాలలో అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, వర్క్‌షాప్‌లు సహకార ప్రాజెక్టులలో పాల్గొనడం వంటివి విద్యార్థులకు అందిస్తారని ఆయన అన్నారు. అధ్యాపకులకు అవకాశాలను అందిస్తుంది. అదనంగా, మిట్స్ ఆల్గేన్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్. లిమిటెడ్ ఉమ్మడి పరిశోధన ప్రాజెక్ట్‌లను అన్వేషిస్తాయి, ఇవి రెండు పార్టీల బలాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ ఎంఓయూ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజి నీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఏ.వి.పవన్ కుమార్, అల్గెన్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ చిత్రాలు ఎంఓయూలపై సంతకాలు చేశారు. కార్య క్రమంలో డాక్టర్ అరుళ్‌కుమార్, డాక్టర్ లక్ష్మీకాంతన్, డాక్టర్ వి.బి.తురాయి రాజ్, అజిత్ కుమార్ జోషి పాల్గొన్నారు.

## జన జాగృతి సేవా సమితి లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




మదనపల్లె, మేజర్‌న్యూస్ : సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అమోఘమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. పట్టణంలోని కృష్ణా నగర్ నందు ఆదివారం ప్రముఖ న్యాయవాది బాలజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జన జాగృతి సేవా సమితి లోగో ప్రారంభోత్సవ ఎమ్మెల్యే షాజ హాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ మదనపల్లి అభివృద్ధికి పెద్దపీట వేసి గ్రీన్ సిటీగా తయారు చేస్తామని,పదివేల ఉద్యోగాలే ధ్యేయంగా ఐటీ కంపెనీలను తీసుకొచ్చి మదనపల్లిలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. బాలజ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసున్న జనజాగృతి సేవా కార్యక్రమాల్లో కీర్తి గడించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ,హెడ్‌కానిస్టేబుల్ రామ్మూర్తి,చైతన్య సంస్థ ఆనంద్ బాబు,కవితా రాణి,జీవిఎస్ బాబు, అనిత, జెసిపి వేణు, మధుసూదన్‌రెడ్డి, భాస్కర్, వెంకటేష్, గురునాథ్‌యాదవ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## భారీవర్షానికి నిండిన గుండ్లపల్లి పాత చెరువు

తంబళ్లపల్లె మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీలోని గుండ్లపల్లి పాత చెరువు గత వర్షాలకు నిండి మొరవపోయింది. చెరువు నిండడంతో ఆయకట్టులోని సుమారు 100 ఎకరాలకు పైగా ఖరీఫ్ వరి సాగు అవుతుందని స్థానిక రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాత చెరువు నిండడంతో సర్పంచ్ మౌలాలి ఆధ్వర్యంలో ఆదివారం ఆయకట్టులోని రైతులు చెరువు కట్టమీద గంగమ్మకు పెద్ద ఎత్తున ఊరేగింపుగా ధీలు బాణాలు సమర్పణ తోపాటు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఆయకట్టులోని రైతులు సాగు నీటిని సద్వినియోగం చేసుకొని ఖరీఫ్ వరి సాగు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సర్పంచ్ మౌలాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె నియోజకవర్గ నేత వేట మల్లికార్జున, గుండ్లపల్లి చెరువు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# ఇంఛార్జి మంత్రి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం




మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఇంఛార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధ్యక్షత అన్నమయ్య జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం ఆదివారం రాయ చోటి లో జరిగింది. ఈ సమావేశానికి మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజ రయ్యారు. ముందుగా ఇంఛార్జి మంత్రికి ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందజేసి స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంచార్జ్ మంత్రి అధ్యక్ష తన జరిగిన తొలి జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చిం చడం జరిగిందన్నారు. మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని కోరామన్నారు. ఔటర్‌రింగ్‌రోడ్డు, పట్టణంలో రోడ్ల విస్తరణ, రోడ్ల మరమ్మ త్తు లు, మౌలిక సదుపాయాలు కల్పనకు తగినన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి మదనపల్లి నియో జక వర్గం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చా రన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రికార్డుల దగ్ధం కేసును త్వరితగతిన విచారణ పూర్తి చేసి భూబాధితులకు న్యాయం చేస్తామని, ఇందుకు కారకులైన వారిని చట్ట పరంగా శిక్షిస్తామని తెలిపారన్నారు. సమావేశంలో మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చమర్తిజగన్మోహన్‌రాజు, పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి, కలెక్టర్ శ్రీధర్, ఎస్పీవిద్యాసాగర్‌నాయుడు పాల్గొన్నారు.

# సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

మొదటి మూడు స్థానాలలో నిలుస్తోందన్నారు. జిల్లాను ముందు వరసలో నిలబెట్టిన కలెక్టర్ శ్రీధర్ చామకూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అవార్డు రావడం సంతోష కరమన్నారు. అన్నమయ్య జిల్లాలో ఉచిత ఇసుక పాలసీ విజయవంతంగా అమలవుతోందని తెలుస్తోందన్నారు. దీపం 2 పథకం ద్వారా జిల్లాలో ఎంతోమంది మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిం డర్లను అందజేయడం సంతోషంగా ఉందన్నారు.


### సంపద సృష్టించడమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి జనార్ధన్‌రెడ్డి



సంపద సృష్టించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా ఇన్చార్జి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి పేర్కొ న్నారు. సంపద సృష్టి కోసం జిల్లాలో పారిశ్రా మిక అభివృద్ధి ఎంతో అవసరమన్నారు. త్వరలో జిల్లాలో స్కిల్ సెన్సెస్ జరగ బోతోం దన్నారు. స్కిల్ సెన్సెస్ కార్యక్రమం ద్వారా అన్నమయ్య జిల్లాలోని యువతకు నైపుణ్యాన్ని పెంచి, వారికి ఉద్యోగ కల్పనకు బాటలు వేస్తా మన్నారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ భూ కుంభకోణం గురించి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియాతో చర్చించడం జరిగిందన్నారు. త్వరలో దీనిపై వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయానికి సంబంధించిన కార్యక్రమాలు, విద్య, వైద్యం అన్ని అంశాలపై రాయచోటి ఎమ్మెల్యే, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఇతర ఎమ్మెల్యేలు, కార్యకర్త లతో కూలంకషంగా చర్చించి అన్నమయ్యజిల్లాను మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేం దుకు కృషి చేస్తామన్నారు.

### కరువు జిల్లాను ఆదుకోవాలి : మంత్రి రాంప్రసాద్ రెడ్డి

కరువు జిల్లా అయిన అన్నమయ్య జిల్లాను అన్ని విధాలా ఆదుకోవా లని అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. జిల్లాలో సుమారు 65 లక్షల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా ప్రజలకు ఉచితంగా ఇసుకను అందజేస్తున్నామన్నారు. మొదటి మంత్రివర్గ సమావేశంలో నిరుద్యో గుల కోసం డీఎస్సీని ప్రకటించి ప్రజల ప్రభుత్వమని నిరూ పించుకున్నామన్నారు. కరువు మండలా ల్లో రైతులకు కర్షకులకుపూర్తిగా సహాయ సహకా రాలు అందించి ప్రభుత్వ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయడానికి కృషి చేస్తా మన్నారు. రాయచోటి నియోజకవర్గంలో వర్షాభా వంతో నీటి సమస్య అధికంగా ఉన్నాయన్నారు. నీటి సౌకర్యం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ జిల్లాలో టమోటా, మామిడి ఎక్కువగా సాగులో ఉన్నదని, ఈ ప్రాంతంలో ప్రాసెసింగ్ కౌల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. లోకేష్‌బాబు నేతృత్వంలో విద్య ఐటీ రంగా ల అభివృద్ధి చెందడంతో పాటు రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాయచోటి ఏరియా ఆసుపత్రికి ఒక ట్రామా కేర్ కావాలని కోరారు. విద్యుత్ శాఖకు శాశ్వత ఉద్యోగుల అవసర మని, దాదాపు 5నెలల నుంచి ట్రాన్స్‌ఫార్మర్లు లేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. నాలుగు నెలలకాలంలో సుమారు 130 బోర్లు వేసామని, పాత బోర్ల కు కూడా కనెక్షన్లు ఇవ్వాల్సిన అవసరం ఉందని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.



### అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి : కలెక్టర్



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంఎల్‌సి, ఎమ్మెల్యేల సహకారంతో జిల్లా అభి వృద్ధికి కృషి చేస్తానని కలెక్టర్ శ్రీదర్ చామకూరి పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించి ఆయా శాఖలు తీసుకున్న చర్యల కార్యా చరణ నివేదికను సభ్యలకు అందజేశామన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత సమర్ధవంతంగా అమలు చేస్తూ అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో అందరం కృషి చేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు.

# అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన సిద్ధవటం టీడీపీ నేతలు



సిద్ధవటం మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఆదివారం సాయంత్రం రాయచోటి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ నేతలు మంత్రిని కలసి సాల్వాతో సత్యరించి పూల బొకే అందజేసి మండల సమస్యలను మంత్రి దృష్టికి తీసు కెళ్లడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి, ప్రతాప్ నాయుడు, వెంకటరమణా నాయుడు, బీసీ నాయకులు సుబ్బయ్యయాదవ్, భాకరాపేట యూత్ శ్రీని వాసులు నాయుడు, రాజాయాదవ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లా ఇన్చార్జ్ మంత్రికి స్వాగతం పలికిన మండల టిడిపి నాయకులు




రామాపురంమేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు మౌలిక సదు పాయాల శాఖ మంత్రి బి సి జనార్దన్ రెడ్డికి మండల టిడిపి నాయకులు అంజన రెడ్డి శ్రీని వాసులు రాయచోటి నియోజ వర్గ సరిహద్దు ప్రాంతమైన రామాపురం మండలంలో ఆదివారం కలిసి ఘన స్వాగతం పలికారు. సందర్భంగా వారు మండలంలో ప్రస్తుత కరువు పరిస్థితులపై మంత్రికి వివరించారు డిఆర్‌సి సమావేశంలో ప్రస్తుత పరిస్థితులపై చర్చించి రామాపురం మండలా నికి రైతాంగానికి తగు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# ఇంఛార్జి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పి.సురేంద్ర యాదవ్



కురబలకోట,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయ చోటిలో జరిగింది. ఈ సమావేశానికి అన్నమయ్య జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర మంత్రి వర్యులు రోడ్లు, భవనాలు, మౌలిక, సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో టిడిపి జిల్లా బీసీసెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు.

# జిల్లా ఇన్చార్జ్ మంత్రిని కలిసిన సుగవాసి



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లాకు ఆదివారం విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాజం పేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గం లోని పరిస్థితులు పలు సమస్యలు, అభివృద్ధి కార్యచరణాలపై, మంత్రి జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. కార్య క్రమంలో నియోజవర్గంలోని అన్ని మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ మంత్రిని కలిసిన పంతగాని నరసింహ ప్రసాద్



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని అన్నమయ్య జిల్లా రాయచోటికి వచ్చిన సందర్భం లో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృ తిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాకు మొదటిసారిగా ఇన్చార్జి హోదాలో వచ్చిన సందర్భంలో పంతగాని ఇన్చార్జి మంత్రి జనార్దన్ రెడ్డిని ఘనంగా సన్మానించి, నియోజక వర్గంలో పలు రాజకీయ అంశాలను మంత్రి వద్దకు తీసుకెళ్లినట్లు తెలిసింది.

# మంత్రి నాదెండ్లను కలిసిన అతికారి దినేష్




రాజంపేట,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనో హర్‌ని రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ రేణిగుంట విమానాశ్ర యంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. నంద లూరు శ్రీ సౌమ్యనాథ స్వామి చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యల గురించి ఆయనకు వివరిం చారు. కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, మస్తాన్ రాయల్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
04 నవంబర్ 2024

# రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది


ప్రతి ఎకరాకు నీరు అందాలన్నదే చంద్రబాబు లక్ష్యం – అంబవరం చెరువు నుంచి ఆయకట్టు కాలువలకు నీరు
రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి..


వల్లూరు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ పరిధిలో సాగు త్రాగు నీరు అందించాలనేదే ప్రధాన లక్ష్యంగా ఉన్నాము అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు, వల్లూరు మండల పరిధిలోని అంబవరం చెరువు నుంచి ఆయకట్టు కాలువలకు ఆదివారం నీటిని విడుదల చేసిన పుత్తా నరసింహారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నుముక లాంటి రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు, అంబవరం చెరువు ద్వారా ఆయకట్టు లో అంబవరం, నలిపిరెడ్డిపల్లి గ్రామాల్లోని 350 ఎకరాల భూములకు నీరు ఉపయోగపడుతుందన్నారు, రైతులు బాగుంటేనే పంటలు పండిస్తారు అప్పుడే మనకు తినే తిండి దొరుకుతుందన్నారు, గత వైసిపి ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదన్నారు, గతంలో రైతులు ఎంతో నష్టపోయారు, కాని రైతు రాజుగా బతకాలన్నదే చంద్రబాబు లక్ష్యమన్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు అండగా నిలబడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తాం న్నారు, ఎన్డీఏ కూటమిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి రైతు బాగుపడతారని తెలిపారు, రాష్ట్రంలోని రైతులందరికీ అండగా నిలుస్తారన్నారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, ఫైర్ శివారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, పుత్తా చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, రమణ, మండల కార్య నిర్వాహ కార్యదర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకుడు సుధా మదన్మోహన్ రెడ్డి, సుధా రమణారెడ్డి, ఇసుకపల్లి వెంకట సుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, పుల్లగూర శ్రీనివాసులు ఎల్లారెడ్డి రైతులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ఉద్యోగుల జేఏసీ ఏకగ్రీవం

కడప మేజర్ న్యూస్ : కడప జిల్లా విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ఉద్యోగాల జెఎసి ఏకగ్రీవంగా ఆదివారం ప్రెస్ కాన్ఫిరెన్స్ హాలులో ఎన్నుకోవడం జరిగినదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా జి సురేంద్ర, ప్రధాన కార్యదర్శిగా వెంకటసుబ్బయ్య అదనపు ప్రధాన కార్యదర్శిగా కృష్ణ చైతన్య, రాష్ట్ర అసోసియేషన్ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ జాయింట్ సెక్రెటరీ వినోద్ పరిధిలో జరిగిన ఎన్నిక కడప జిల్లాలోని ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్ పక్కన ఉద్యాన కార్యాలయంలో గ్రామ ఉద్యాన సహాయకులు సమావేశం నిర్వహించారు. జిల్లాలో గ్రామ హార్టికల్చర్ ఉద్యోగులు ఎన్నిక ఏకగ్రీవం జరిగింది విలేజ్ హార్టికల్చర్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎన్నిక ఏకగ్రీవం జరిగినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. హార్టికల్చర్ అసిస్టెంట్ ఉద్యోగులు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఈసీ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి సురేంద్ర, ప్రధాన కార్యదర్శిగా వెంకటసుబ్బయ్య, ట్రెజరర్ గా సందీప్, జాయింట్ సెక్రెటరీగా తిరుమలేష్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా మహేష్ నాయక్, ఇంతియాజ్ ను ఉద్యోగులు ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు అనంతరం ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ హార్టికల్చర్ ఉద్యోగుల సమస్యల తరఫున కృషి చేస్తామన్నారు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

## భారతదేశంలో స్టార్టప్ రంగంలో కొత్త అధ్యాయం బాస్కర్ ప్లాట్ ఫామ్

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: భారతదేశంలో స్టార్టప్ లకు నూతన వేదికగా రూపుదిద్దుకుంటున్న బాస్కర్ వేదికను స్టార్ట్ అప్ ఇండియా వారు (భారత స్టార్టప్ పరిజ్ఞాన ప్రాప్యత రిజిస్ట్రీ) ప్రారంభించారు. ఈ భాస్కర్ వేదిక రూపకల్పనకు, ప్రణాళికకు ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా,పులివెందులకు చెందిన అల్లం భాస్కర రామ్ స్థాపించిన "కెర్డోస్ ఇన్‌ఫ్రాసాఫ్ట్" అనే సంస్థ కృషి చేసింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ వారికి కంపెనీ కేరడోస్ సంస్థ జనరల్ మేనేజర్ అల్లం భాస్కర రామ్ , డైరెక్టర్ రాజేశ్లు తమ ఆలోచనలను, ప్రణాళికలను పంపించడం జరిగింది. ఇందుకు స్పందించిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు స్టార్ట్ అప్ ఇండియా వారు వెంటనే"బాస్కర్ వేదిక"ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వేదికకు కేరడోస్ సంస్థ జనరల్ మేనేజర్ భాస్కర రామ్ పేరులోని భాస్కర్ ను తీసుకోవడం విశేషము.ఈ వేదిక ద్వారా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, మార్గదర్శకులు, విధాన నిర్ణేతలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ, స్టార్టప్‌లకు మార్కెట్ల పెద్ద అవకాశాలు, నూతన మార్గదర్శకాలు అందించే విధంగా డిజైన్ చేయబడింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ వారు ఒక ప్రశంసా పత్రాన్ని కూడా కెరడోస్ సంస్థ ప్రతినిధులకు పంపించారు. కెర్డోస్ ఇన్‌ఫ్రాసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సాంకేతికత, ఆవిష్కరణల్లో ప్రత్యేకంగా పనిచేస్తున్న సంస్థగా, ప్రధానంగా ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ల అభివృద్ధి వాటికి మద్దతు అందించడంలో కృషి చేస్తూ ఉంది. బ్లాక్‌చైన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, ఫుల్ స్టాక్ వెబ్ డెవలప్‌మెంట్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చేయడం ఈ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం. అంతే కాకుండా, లినక్స్ ఫౌండేషన్, హైపర్‌లెడ్జర్ ఫౌండేషన్, ఓడబ్ల్యుఏస్పి, క్లౌడ్ ఫ్లేర్, ఐపిఎఫ్ఎస్, ఎథీరియం, డిబియన్ వంటి అంతర్జాతీయ ఓపెన్ సోర్స్ సంస్థలతో భాగస్వామ్యాలు కలిగి, ఈ సంస్థ వాటి అభివృద్ధికి కూడా తోడ్పడుతోంది.



బాస్కర్ వేదికలో "కెర్డోస్ ఇన్‌ఫ్రాసాఫ్ట్" సంస్థ కీలక భాగస్వామిగా ఉండటంతో, దేశవ్యాప్తంగా స్టార్టప్ లు వ్యాపార అవకాశాలను విస్తరించుకోవడం, పెట్టుబడిదారుల్ని ఆకర్షించడం, సాంకేతిక జ్ఞానం పెం పొందించుకోవడం సులభతరం అవుతుంది. గ్లోబల్ ఎంట్ర ప్రెన్యూర్షిప్‌లో భారతదేశ స్థాయిని పెంచుతూ, యువ పారిశ్రామిక వేత్తలకు బాస్కర్ వేదిక ద్వారా కొత్త ఆవిష్కరణలకూ, అభివృద్ధికీ ప్రేరణను అందించేలా కెర్డోస్ ఇన్‌ఫ్రాసాఫ్ట్ సంస్థ కృషి చేస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను ఆలోచనలను సూచనలను సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖకు పంపించగా వారు ఈ కెరడోస్ సంస్థ ప్రతిపాదించిన సూచనలకు అనుగుణంగా భాస్కర్ వేదికను ప్రకటించడం విశేషం. అంతేగాక కెరడోస్ సంస్థ ప్రతినిధులను వారిని ప్రత్యేకంగా అభినందించారు.భారతదేశ ఆవిష్కరణల భవిష్యత్తును అభివృద్ధి చేయడంలో భాగస్వాములు కావాలని, బాస్కర్ ద్వారా కనెక్ట్ అయి, క్రమంగా నూతన స్టార్ట్సు లు ఎదగాలని కెరడోస్ సంస్థ ప్రతినిధులు అల్లం భాస్కర్, రాజేష్ లు కోరుతున్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల పరిధి లోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఆదివారం అట్లూరు మండల ఎస్సై బి రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సరైన పత్రాలు లేని 17 మోటార్ వాహనాలకు రూ.3095 ఫైన్ వేశారు. అలాగే హెల్మెట్ లేని 13 ద్విచక్ర వాహనాలకు ఫైన్‌లు విధించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని డ్రైవింగ్ లైసెన్స్ అలాగే వాహనాల ధ్రువీకరణ పత్రాలను తమ వెంట తెచ్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

## వైద్య ఉద్యోగుల మెడపై ఎఫ్ఆర్ఎస్ కత్తి : శ్రీనివాసరెడ్డి



పోరుమామిళ్ల రూరల్, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వంలో జగన్ ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్ఎస్ సిస్టం ఫీల్డ్‌లో పని చేస్తున్న ఉద్యో గులకు వర్తింప చేయడం చాలా బాధాకరమని జగన్ ప్రభుత్వం గతం లో ఉద్యోగులను మానసికంగా వేధించి ఆర్థికపరమైన ఇబ్బందులకు గురిచేసి ఉద్యోగుల కోపానికి గురి కావడం జరిగిందని రాష్ట్ర తెలుగు నాడు వైద్య ఉద్యోగు ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆయన పొరుమామిళ్లలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడడానికి అన్ని శాఖల ఉద్యోగులు సపోర్ట్ చేయడం జరిగిందన్నారు. అయితే ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం పెట్టిన జీవోలను ఉద్యోగులపై రుద్దడం బాధాకరమన్నారు.. ఫేసియల్ రికగ్ననైజేషన్ సిస్టమ్‌ను వెంటనే ఫీల్డ్‌లో పనిచేస్తున్న కొన్ని డిపార్ట్మెంట్ లలో తీసివే యడం జరిగింది. ఎమర్జెన్సీ డిపార్ట్ మెంట్ అయిన వైద్య ఆరోగ్యశాఖ లో ఉదయం 9నుండి సాయంత్రం 4గంటలకు ఎఫ్ ఆర్ ఎస్ వేయాలి అనడం మూర్ఖత్వం. ఎందుకంటే ఉదయం 9గంటలకు ముందు సాయంత్రం 4గంటల తర్వాత వైద్య శాఖలో ఎపిడమిక్ డ్యూ టీస్, జూమ్ మీటింగులకు హాజరు కాకపోతే ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో ముందుగా తెలియజేయాలి. వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఎన్ హెచ్ యం (నే షనల్ హెల్త్ మిషన్) ఉద్యోగులైన డాక్టర్స్, సెకండ్‌ఏ యన్‌యమ్స్, యంయల్‌హెచ్‌పీలకు అక్టోబర్ నెల జీతంలో భారీగా కోత విధించడం అన్యాయం. తొందరలో రెగ్యులర్ ఉద్యో గులకు కూడా ఎఫ్ఆర్ఎస్‌ను లింక్ చేసి జీతాలలో కోత పెడతారని ఉద్యోగులు తమ భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ఎఫ్ ఆర్ ఎస్ శిష్టాన్ని రద్దు చేయాలని రాష్ట్ర తెలుగునాడు వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు ముడియాల శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో ప్రభు త్వాన్ని కోరారు. చిరుఉద్యోగులకు ఎఫ్ఆర్ఎస్ ద్వారా జీతాలలో కోత విధించడం అన్యాయం అన్నారు. 9గంటలకు ఆన్‌లైన్ సిష్టం పని చేయక పోయినా, ట్రాన్స్ పోర్ట్‌లో లేట్ అయినా జీ తంలో కోత విధించడం బాధాకరం. కావున ఫీల్డ్ లో పని చేస్తున్న అన్ని కేడర్స్ ఉద్యోగులకు ఈ ఎఫ్ ఆర్ ఎస్ శిష్టాన్ని రద్దు చేయా లని శ్రీనివాస రెడ్డి కోరారు. అదే విధంగా 143/32 జీ ఓ వలన అనేక మంది వై ద్య ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ఈ జీఓను అప్పటి తెలుగుదేశం పార్టీ రాష్ట్రనాయకులు, ఇప్పటి మంత్రి వర్గంలో వ్యవ సాయశాఖా మంత్రి వర్యులు జగన్ ప్రభుత్వాన్ని అసెం బ్లీలో రీ డిప్లాయ్‌మెంట్‌పైన వ్యతిరేకం గా మాట్లాడ టం జరిగింది. ఇటీవల రాష్ట్ర తెలుగు నాడు వైద్యఉద్యోగులసంఘము రాష్ట్రఅధ్యక్షులు నాగరాజు వ్యవ సాయశాఖా మాత్యులు కింజారపు అచ్చం నాయుడుకి వైద్య ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయం గురించి మెమోరాండం ఇవ్వడం జరిగింది. తెలుగునాడు రాష్ట్ర నాయకులు వర్కింగ్ ప్రెసి డెంట్ భానుమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచార్యులు, రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటలక్ష్మి, రాష్ట్ర నాయకులు వైద్య ఉద్యోగులకు జరుగుతున్న అన్యా యాలు ఎఫ్ ఆర్ ఎస్ 143/32జీ ఓ పైన ప్రభుత్వ పెద్దలను కలిసి వివరించడం జరిగిందని తెలుగునాడు వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు.

# కమలాపురం నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

## కమలాపురం వైసిపి నాయకుడు సాయినాథ్ శర్మ డిమాండ్

కమలాపురం, మేజర్‌న్యూస్ : కరువుకు శాశ్వత నిలయమైన కమలాపురం నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని వైయస్సార్సీపి రాష్ట్ర నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ డిమాండ్ చేశారు. కమలాపురంలో ఆదివారం సాయంత్రం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. అతివృష్టి అనావృష్టి కారణంగా కమలాపురం నియోజకవర్గంలోని రైతాంగం పంటలు చేతికి రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కమలాపురం నియోజక వర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండల జాబితాలో కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలాలు లేకపోవడం రైతులకు తీరని అన్యాయమన్నారు కమలాపురం నియోజకవర్గంలో డెబ్బై శాతం పైగా రైతులు వర్షాధారం పంటలు సాగు చేస్తుంటారన్నారు. అధిక శాతం మెట్ట భూమి ఉండడంతో రైతులు వర్షాల మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గత ఏడాది వర్షాలు లేక పంటలు చేతికి రాక రైతులు అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అధికారులు కమలాపురం ప్రాంతం రైతుల సమస్యలను గుర్తించకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా చెప్పుకునేటువంటి ప్రభుత్వం కమలాపురం నియోజకవర్గ రైతాంగానికి ఇంతటి అన్యాయం చేయడం రైతులకు ద్రోహం చేసినట్లేనన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. వీరపునాయన పల్లె మండలం పెండ్లిమర్రి మండలాలలో ఉల్లి గడ్డలు సాగు చేస్తున్న రైతుల పరిస్థితి చాలా దయనీయంగా మారిందన్నారు. ఇటీవల రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పులివెందులలో ఉల్లి రైతుల సమస్యల గురించి నియోజకవర్గంలో రైతులతో చర్చించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారన్నారు. సరైన సమయంలో వర్షాలు కురవక, పంటలు చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలతో మరికొన్నిచోట్ల రైతులు నష్టపోతూనే ఉన్నారన్నారు. కమలాపురం కరువును శాశ్వతంగా పరిష్కరించడానికి నియోజకవర్గంలో వ్యవసాయం పంటల సాగులో అనుభవం ఉన్న రైతులతో కమిటీ వేసి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఉల్లి రైతుకు తక్షణమే నష్టపరిహారం భారీగా చెల్లించాలని ఆయన కోరారు. రైతులు పడుతున్న ఇబ్బందులను వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించకపోవడం శోచనీయమన్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా తాము వినతిపత్రం పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రాప్ విధానం ద్వారా రైతులకు భారీగా నష్టం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రిగా సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు కమలాపురం నియోజకవర్గ రైతాంగ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలనిఅయన కోరారు.



# దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోండి

## సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల అర్బన్ పరిధిలోని బాలికల హాస్టల్‌ను సందర్శించి బాలికలకు మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా,బోదకాలు మెదడువాపు వ్యాధి వంటి వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పరాన్న జీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుంది. డెంగ్యూ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమకాటు తరువాత 3 నుండి14 రోజులలో రావచ్చు. ఇది ఆడ ఈడీస్ దోమ ద్వారా కాటు ద్వారా వ్యాపిస్తుంది ఈడీస్ దోమ పైన తెల్లని చారలు ఉంటాయి దీనిని టైగర్ దోమ అని కూడా అంటారు. మెదడువాపు ఇది కూడా ఒక వైరస్ వలన కలిగే వ్యాధి వైరస్‌తో ఇన్ఫెక్ట్ అయిన క్యూలెక్స్ దోమ కాటు ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. 2 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలు ఈ వ్యాధి బారినపడే అవకాశాలు ఎక్కువ. దోమ కాటుకు గురైన నాలుగు నుండి ఆరు రోజులకు లక్షణాలు కనిపిస్తాయి. బోధ వ్యాధి ఈ వ్యాధి క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినప్పటికీ, తీవ్రమైన శారీరిక తద్వారా మానసిక ఇబ్బందులను కలుగజేస్తుంది. ముందుగా ఇది జ్వరంతో మొదలై లింఫ్ గ్రంధులు వాచి సంకల్లో గజ్జల్లో బిళ్ళలు కట్టడంతో మొదలై క్రమేనా అవయవాల వాపునకు దారితీస్తుంది. చికెన్ గున్యా వైరస్‌తో ఇన్ఫెక్ట్ అయిన ఈడీస్ దోమ కుట్టడం ద్వారా ఈ వ్యాధి వస్తుంది. ఈ వైరస్ ఉన్న ఈడీస్ దోమ కుట్టిన 3 నుండి 12 రోజుల లోపల చికెన్ గున్యా జ్వరం వస్తుంది. అని పై వ్యాధులకు సంబంధించిన లక్షణాలు ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని సిద్దయ్య అన్నారు.

# విజయవంతంగా కడప రెడ్డి రైతు బంధువుల ఆత్మీయ సభ

## పార్టీలకు అతీతంగా పాల్గొన్న రెడ్లు

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : కడప ఉమ్మడి జిల్లా రెడ్డి రైతు బంధువుల ఆత్మీయ సభ స్థానిక జయరాజ్ గార్డెన్ నందు భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సుమతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రెడ్ల ఐక్యత, రెడ్డి రైతుల వ్యవసాయం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రసంగించారు, రెడ్లు తమ పిల్లలకు విలువలు, సమాజ బాధ్యత, హక్కులు, విలువలతో కూడిన విద్య, తల్లిదండ్రులను,గురువులను, సమాజాన్ని గౌరవించే విధంగా తీర్చిదిద్దాలన్నారు,రెడ్లు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు, రెడ్డి అంటే ఉపాధి ఉద్యోగం కల్పించే స్థాయికి ఎదగాలని కోరారు, రెడ్డి రాజులు వందల సంవత్సరాల క్రితమే ఏకధాటిగా 120 సంవత్సరాలు పరిపాలించిన ఘన చరిత్ర అని వక్తలు గుర్తు చేశారు. రెడ్లు ఐక్యమత్యం కావాల్సిన అవసరం ఆసన్నమైందని కోరారు,రెడ్డి అంటే పదిమందికి సాయం చేసేవాడని, రెడ్డి అంటే మోసపోయే వాడే గాని మోసగించేవాడు కాదని, అటువంటి రెడ్ల మగ పిల్లలు వ్యవసాయం చేస్తుంటే వారికి పిల్లనిచ్చే వారే కరువయ్యారని,ఆడపిల్లలు ఉన్నా ప్రతి ఒక్క తల్లి తండ్రులు,ప్రభుత్వ ఉద్యోగులకు సాఫ్ట్వేర్ ఇంజనీర్ లకు తమ పిల్లలను ఇచ్చి పెళ్లి చేస్తే సంతోషంగా ఉంటారని ఆలోచిస్తున్నారని ఇది చాలా తప్పని వారు పేర్కొన్నారు,రెడ్డి రైతు వ్యవసాయం చేయకపోతే తినేదానికి అన్నం కూడా కరువు అవుతుందని గుర్తు చేశారు,ఇకనైనా ఆడపిల్లల తల్లిదండ్రులు మేల్కొని మన కళ్ళ ముందర ఉన్న,మనం చూస్తున్న రెడ్లమగ పిల్లలకు మన ఆడపిల్లలను ఇచ్చి వివాహాలు చేసే విధంగా ముందుకు సాగాలన్నారు, అనంతరం యోగి వేమన రెడ్డి, హేమారెడ్డి,మల్లమ్మల చరిత్ర తెలియజేశారు, అనంతరం సైరా నరసింహారెడ్డి వేషధారణతో ఏకపాత్రాభినయంతో సభను అలరించారు,అనంతరం పవర్ ట్రాక్ ట్రాక్టర్ల షోరూం వారు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు,విందు కార్యక్రమాన్ని ఆరగించారు.

# బాలికను రేప్ చేసి చంపిన సుశాంత్‌ను వెంటనే ఉరి తీయాలి : సిపిఐ




కలసపాడు, మేజర్‌న్యూస్ : కె.వి.పురం మండలంలో ఓబూరు యానాది కాలనీకి చెందిన మధు తన భార్య బిడ్డలతో పనులు లేకపోవడంతో తన అత్తగారి ఊరైన వడమాలపేట మండలం ఏ.ఎం పురంలో ఉంటూ కూలి పనులకు వెళ్లిన సందర్భంగా అదే కాలనీకి చెందిన కామందుడు మూడు సంవత్సరాల బాలికను మాయ మాటలు చెప్పి రేప్ చేసి చంపిన దుర్మార్గుడిని వెంటనే శిక్ష ఉరిశిక్ష వేయాలని సిపిఐ పార్టీ కలసపాడు మండలకార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. మరణించిన చిన్నారి ఆత్మ శాంతి కలగాలని తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఇలాంటి కామాంధుడిని వెంటనే బహిరంగ ప్రదేశాల్లోని ఉరితీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రామనపల్లి పంచాయతీలో టీడీపీ సభ్యత్వ నమోదు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : టీడీపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం మండలంలోని రామనపల్లి గ్రామపంచాయతీలో జోరుగా సాగుతుంది. రామనపల్లి పరిధిలో ఉన్నటువంటి 92 బూత్ లో చెన్నూరు క్లస్టర్ ఇంచార్జి తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం చేయండి జరిగింది. ఈ సందర్భంగా వారు నూతన, రెన్యువల్ సభ్యత్వాలు చేశారు. అంతేకాకుండా టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనం, ప్రమాద భీమా వర్తింపు పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బీసీ సెల్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం, చెన్నూరు ఐటిడిపి ఛాంపియన్ యామల మణికంఠ, భూత్ ఇంచార్జ్ భవాని ఆచారి, ముండ్ల నరసింహారెడ్డి,మణికంఠ రాజు, వెంకటసుబ్బారెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యంపై సీఐ రోషన్ ఉక్కుపాదం


## 10 అక్రమ బాటిళ్లు పట్టుకున్న ఎఎస్సై ప్రసాద్



వల్లూరు, మేజర్‌న్యూస్ : కమలాపురం సీఐ రోషన్ ఆదేశాల మేరకు అక్రమంగా మద్యం బాటిళ్లు అమ్మకాలపై విస్తృత దాడులు నిర్వహించిన వల్లూరు పోలీసులు, ఆదివారం వల్లూరు ఏఎస్ఐ ప్రసాద్ సిబ్బందితో కలిసి పైడికాలువ క్రాస్ వద్ద అక్రమంగా మద్యం అమ్ముతున్న వేల్పుల చిన్న రెడ్డయ్యను పట్టుకొని అతని వద్ద 10 మద్యంపై బాటిల్లను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశారు, ఈ సందర్భంగా సిఐ రోషన్ మాట్లాడుతూ అక్రమ మద్యంపై ప్రత్యేక దృష్టి ఉంచినట్లు తెలిపారు, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తుల సవరణ బిల్లుకు టీడీపీ వ్యతిరేకం

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమీర్ బాబు



కడప సిటి, మేజర్ న్యూస్: వక్ఫ్ బోర్డు ఆస్తులకు సంబంధించిన 2024 సవరణ బిల్లుకు తమ తెలుగుదేశం పార్టీ పూర్తి వ్యతిరేకమని పార్ల మెంటులో కూడా ప్రవేశపెట్టదని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీఎస్ అమీర్ బాబు (నవాబ్ జాన్) అన్నారు న్యూఢి ల్లీలో జమియత్ ఉలేమా హింద్ నిర్వహిం చిన "భారత రాజ్యాంగ పరిరక్షణ కన్వెన్షన్" గురించి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత ఎన్ చంద్రబాబు నాయు డు లౌకిక వాది అని దేశం ఐక్యత, సమగ్రత, బహుళత్వంలో ఏకత్వం అని భావించే వ్యక్తి అని చెప్పారు. తమ పార్టీ ముస్లింల పక్షాన ఉందని ఈ విష యాన్ని పార్టీ పెద్దలంతా సీరియస్‌గా తీసుకుంటామని చెప్పారు. ప్రతి ముస్లిం సమస్యల్లోనూ అండగా నిలుస్తుందని చంద్రబాబు ఒక్కరే అని అన్నారు. ఒక వేళ కేంద్ర బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశ పెడితే తాము పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు. దేశ వ్యాప్తంగా మదర్సాలను లక్ష్యంగా చేసుకోవడం వంటి వాతావరణాన్ని సృష్టించడాన్ని నిరసించారు. ముస్లింల ఇళ్ల ను బుల్డోజర్‌లతో కూల్చి వేయడం, గొడ్డు మాంసం పేరుతో ముస్లింలను హిం సించడం, ముస్లింలను మూకుమ్మడిగా కొట్టడం పాలస్తీనాపై ఇజ్రాయెల్ దురాక్ర మణతో సహా ఇతర సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చంద్రబాబు రాకతో రాష్ట్రానికి నవ శకం రానుంది షేక్ షఫీ ఉల్లా



పీలేరు మేజర్ న్యూస్ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత మన రాష్ట్రానికి నవ శకం రానున్నదని కేంద్ర ప్రభుత్వం నుండి ఆయన ఇప్పటికే లక్షల కోట్ల రూపాయలను మంజూరు చేయించుకుని అభివృద్ధి పనులు చేస్తున్నారని. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజక వర్గం టిడిపి సీనియర్ నాయకులు పారిశ్రామికవేత అన్నదాత షేక్ షఫీ ఉల్లా ఆదివారం తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించిపోయిందని దానిని గాడిలో పెట్టుటకు ప్రాజెక్టులు, పోలవరం తో పాటు ఇతర ప్రాజెక్టులు అమరావతి రోడ్ల నిర్మాణాలు పరుగులు ఎత్తిస్తున్నారని గతంలో 3000 రూపాయలు పెన్షన్ ఇస్తే చంద్రబాబు నాయుడు 4000 రూపాయలు ఇస్తున్నారని మాట మేరకు దీపావళి రోజున ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారని అప్పుల ఊబిలో ఉన్న గ్రామ పంచయతీలకు నిధులు మంజూరు చేయించారని మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటన ద్వారా నూరు కంపెనీల దిగ్గజాలు మన రాష్ట్రానికి పెట్టుబడులతో వచ్చేలా చేశారని దాని ద్వారా లక్షలాది నిరుద్యోగులకు ఉద్యోగాల లభిస్తాయని షఫీ ఉల్లాతెలిపారు. అన్నదాతకు చేయూతనిచ్చుటకు చెరువులు కుంటలు కాలువల అభివృద్ధికి నీటిపారుదుల శాఖ ద్వారా నిధులు మంజూరు చేశారని ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయనున్నారని. ఇచ్చిన మాట మేరకు మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి తక్కువ ధరకే నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నారని టిడిపి ఆవిర్భావం నుండి మైనారిటీలకు సర్పంచ్ ఎంపీపీ జడ్పిటిసి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ మరియు మంత్రి పదవులు ఇచ్చారని ముస్లిం ఆణిముత్యం అయినా ఏపీజే అబ్దుల్ కలాం రాష్ట్రపతిని చేసిన ఘనత చంద్రబాబుదేనని, హజ్ యాత్రకు వెళ్లే వారికి ఉచితంగా లక్ష రూపాయలు మంజూరు చేస్తున్నారని కడప విజయవాడలో హజ్ హౌస్ పునర్ నిర్మాణ చేయించారని రైతుకు రైతుకు మధ్య పొలాల సరిహద్దుల్లో వివాదాలు రాకుండా ఉండుటకు వారి సమక్షంలోనే రిసర్వే చేయిస్తున్నారని జనవరి 1 నుండి కొత్త పెన్షన్లు రేషన్ కార్డులు ఇంటి పట్టాలు మంజూరు చేయనున్నారని వచ్చే ఐదేళ్ల పాలనలో పేదల ఆదాయం రెట్టింపు చేసి వారిని సంపన్నులుగా చేయుటకు చంద్రబాబు కంకణం కట్టుకున్నారని, 2029 వచ్చే ఎన్నికలలో మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని షేక్ షఫీ ఉల్లా జోష్యం చెప్పారు.

# అట్టహాసంగా యూటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభ

## - హాజరైన మాజీ ఎమ్మెల్సీ విఠపు సుబ్రమణ్యం




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పాలకుల విధి,విధానాల వల్ల ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయని దీన్ని కాపాడుకోవడానికి యూటిఎఫ్ నిరంతరం కృషి చేయాలని కౌన్సిల్ మాజీ ఉపాధ్యాయ ఎమ్ఎల్సీ విఠపు బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. ఆదివారం మదనపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్నమయ్య జిల్లా యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ నిర్వహించారు. ఈ సభకు విఠపు బాలసుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా యూటిఎఫ్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సభలో బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కార్పోరేట్ అనుకూల విధానాలు కారణంగా పేదప్రజలకు చదువులు దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారుప్రభుత్వ విద్యారంగం బాగుపడాలంటే యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ కొరకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అధ్యయనం,అధ్యాపనం,సామాజిక స్పృహ స్తంభాలుగా యుటిఎఫ్ పనిచేస్తోందన్నారు. ఒక ఉపాధ్యాయ సంఘం లక్ష సభ్యత్వాలతో రాష్ట్రంలోనే బలమైన సంఘంగా ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది ఒక్క యూటిఎఫ్ మాత్రమేనని గర్వంగా చెప్పుకోవచ్చునన్నారు. ఈ వరవడినిని కొనసాగిస్తూ,నిజాయితీ నిబద్ధతతో కార్యకర్తలు పనిచేయాలని ఉద్ఘాటించారు. రాష్ట్ర అధ్యక్షులు హరిప్రసాద్ మాట్లాడుతూ కార్పొరేట్ కు అనుకూలంగా ప్రభుత్వాలు పనిచేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాలరాస్తోందని కార్పోరేట్ ప్రయోజనాలే పరమా వధిగా పనిచేయడం వలన వేలకోట్లు ప్రభుత్వం బకాయిలు పడుతోందన్నారు. 13వ పిఆర్సీ ఊసే ఎత్తడం లేదని, నెలవారి ప్రమోషన్ పక్కన పెట్టారన్నారు. యూటిఎఫ్ వీటన్నిటిని సాధించి తీరుతుందని, త్వరలోనే ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. పూర్వ రాష్ట్ర కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులు,పెన్షనర్లలో ఏర్పడిన అసంబద్ధతను తొలగించడంతోపాటు వెంటనే ప్రమోషన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్ ప్రమోషన్లు ఇవ్వాలని, పదవి విరమణ కారణంగా ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయడంతో పాటు ప్రధానోపాధ్యాయ పోస్టులను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ప్రయోజనాలు, విద్యార్థుల భవిష్యత్తు కొరకు యూటిఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ స్వర్ణోత్సవ మహాసభకు రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజు,శ్రీనివాసులురెడ్డి, గౌరవాధ్యక్షులు సుధాకర్ నాయుడు, హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి బాబీర్, సహాధ్యక్షులు హేమలత, చంద్రశేఖర్, పురం వెంకటరమణ, సురేంద్రరెడ్డి, రమణమూర్తి, ఆదినారాయణ, భాస్కర్‌రెడ్డి, సుధాకర్,అక్రం బాషా దావుద్దీన్, శ్రీనివాసులు, అంజాద్, వెంకటయ్య, హరికృష్ణ, శీనప్ప, యూనస్, జిల్లా యూటిఎఫ్ కేడర్ పాల్గొన్నారు.

# మద్దిరేవుల హరిజనవాడలో మెడికల్ క్యాంప్



లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండలంలోని మద్దిరేవుల బిల్డింగ్ హరిజనవాడ నందు ఆదివారం సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, సూచన మేరకు వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడమైనది. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నందున ఇటీవల కురిగిన వర్షాలకు జ్వరాలు వస్తున్నందున గ్రామంలోని రోగులకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భముగా దేవలంపల్లి పీహెచ్‌సీ సీఈఓ దీప్తి మాట్లాడుతూ ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈరోజు నీరు ఆ రోజే ఉపయోగించాలని ప్రజలకు తెలియచేసారు. వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామస్థులకు బి పి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఎప్పటి కప్పుడు గ్రామంలో, పారిశుధ్య చర్యలు చేపట్టు తున్నట్లు, అవసరమైన చోట బ్లీచింగ్ చల్లిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దేవలంపల్లె వైద్యబృందం సచివాలయం ఏఎన్ఎం విజయ కుమారి ఆశా కళావతి, పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.


# మల్లయ్య కొండలో క్లీన్ అండ్ గ్రీన్



తంబళ్లపల్లె మేజర్‌న్యూస్. తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి లక్షలాది మంది భక్తులకు ఆరాధ్యదైవం. ఆ దేవదేవుని సేవ చేయడానికి తమకు నచ్చిన విధంగా సేవ చేసి ఆయన ఆశీర్వాదం పొందారు. ఇదే స్ఫూర్తితో ఈ మధ్య కాలంలో మల్లయ్య కొండ మహాశివుని ఆలయ ప్రాంగణం లో పెద్ద ఎత్తున చెత్తాచెదారం పేరుకుపోయింది. తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రం ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు రమేష్‌లో మానవత్వం పరిమళించింది. ఆదివారం ఆయన పలువురు కూలీలను ఏర్పాటు చేసి ఆలయ ప్రాంగణంతోబాటు పరిసర ప్రాంతాలలోని చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు తొలగించి తన వంతు సహకారం అందించారు. మల్లయ్య కొండ పారిశుధ్యం పై సహకరించి స్ఫూర్తిగా నిలిచిన క్షేత్ర సహాయకుడు రమేష్ ను దేవాదాయ శాఖ ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, ఏపీవో అంజనప్ప, ఈసీ రామన్న, ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు

## పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్‌న్యూస్ రాజంపేటలోని తన స్వగృహంలో బిజెపి క్రియాశీలక సభ్యత్వాన్ని జిల్లా ఉపాధ్యక్షులు క్రియాశీలక సభ్యత్వం కన్వీనర్ సురేష్‌రాజు కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో రెండు రకాల సభ్యత్వం ఉంటుందని ఒకటి సాధారణ సభ్యత్వం రెండు క్రియాశీలక సభ్యత్వం సాధారణ సభ్యత్వం భారతీయుడు అయి ఉంటే సరిపోతుంది క్రియాశీలకు సభ్యత్వం చేయాలంటే పార్టీ కార్యకర్త వండి తను తన రెఫెరల్ కోడ్‌తో 100 మందిని పార్టీ సభ్యులుగా తను చేర్పించిన వారికి వంద రూపాయలు పార్టీ రుసుము చెల్లించి వారికి క్రియాశీలక సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని ప్రతి మండలానికి 25 నుంచి 50 మందికి ఇది అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాజు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఈ పాపయ్య మాజీ మండలాధ్యక్షులు ప్రభావతమ్మ బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బిజెపి రాజంపేట మండల కార్యదర్శి హనుమంతు సురేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భర్త కనిపించడం లేదని భార్య ఫిర్యాదు

చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండెం మండలం, మల్లూరు గ్రామ, కోడిదేపల్లికి చెందిన మొదెం చౌడయ్య ఈనెల 3వ తేదీ నుంచి కనిపించడం లేదని ఆయన భార్య మొదెం కుమారి స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిన్నమండెం పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యానగర్ కాలనీకి సిసి రోడ్డు ఏర్పాటు చేయండి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : కురవంక గ్రామ పంచాయతీ సర్పంచ్ పసుపులేటి చలపతికి స్థానిక విద్యానగర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా కురువంక గ్రామ పంచాయతీ పరిధిలోని విద్యానగర్ ప్రాంతంలో నూతన సిసి రోడ్లు నిర్మించాలంటూ వారు సర్పంచుకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ ఇప్పటికే కురువంక పంచాయతీలోని భువనేశ్వరి నగర్ ప్రాంతంలో నూతన సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందని గుర్తు చేశారు. కురవంక పంచాయతీలో భాగమైన విద్యానగర్ ప్రాంతంలో కూడా నూతన సీసీ రోడ్ల నిర్మాణంతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో విద్యానగర్ అసోసియేషన్ సభ్యులు సర్పంచ్ పసుపులేటి చలపతికి కృతజ్ఞతలు తెలిపారు.

# అదట్ట.. ఇదిట్ట.. ఇట్టయితే ఎట్టా ?

(మొదటి పేజీ తరువాయి)

కడుపొచ్చి పిల్లలు పుట్టి పెద్ద కుటుంబం అయిపోయింది. చెరువుకు కరువొచ్చి కాలవలా అయిపోయింది. ఎక్కడ ప్రభుత్వ ఆస్తి అన్యాక్రాంతం అవుతోందని తెలిసినా వెంటనే వెళ్లి స్వాధీనం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ రెవెన్యూ కోడ్ - 1999లోని సెక్షన్ 62 చెబుతోంది. అలాగే కబ్జాదారులపై 6 నెలల నుంచి ఐదేళ్ల దాకా శిక్షలు పడే విధంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సెక్షన్ 67 చెబుతోంది. ఆ కబ్జాకు సహకరించిన వారిపైనా అదే రకమైన చర్యలు తీసుకోవాలని సెక్షన్ 68 చెబుతోంది. ఈ రకమైన చర్యలు తీసుకోకపోతే సంబంధిత అధికారికి ఆ శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సెక్షన్ 255 చెబుతోంది. విషయం తెలిసినప్పటికీ చర్యలు తీసుకోకుండా కబ్జాదారులకు సహకరించే అధికారులకు ఐపీసీ సెక్షన్లు కూడా వర్తిస్తాయి. సెక్షన్ 406 కింద మూడేళ్ల వరకూ జైలు శిక్ష విధించొచ్చు. సెక్షన్ 409 ప్రకారం పదేళ్లకు తక్కువ కాకుండా జీవిత ఖైదు కూడా విధించొచ్చు. చట్టాలు ఇంత పకడ్బందీగా ఉన్నా రెవెన్యూ అధికారులుగానీ, ప్రభుత్వాలుగానీ 20 ఏళ్లుగా పట్టించుకున్న పాపాన పోలేదు.

# నరకపు దారులు....!



పోరుమామిళ్ళ, మేజర్‌న్యూస్ : అవి పేరుకు మాత్రమే తారురోడ్లు.. వాటిపై రోడ్డెక్కితే చాలు మన బ్రతుకులు తెల్లారిపోతాయి. అధ్వాన్నంగా తయారైన ఈరోడ్లు వారానికి ఒకరో ఇద్దరివో ప్రాణాలు బలి తీసుకుంటున్నాయి. నరకం అంటే ఏమిటో ఈరోడ్లు ప్రత్యక్షంగా చూపిస్తున్నాయి. ఇందులో ప్రయాణం మన నడుములు విరగగొడుతోంది. గుంతల్లో మన పని అంతే అధికారులలో మారని అలసత్వం, కాంట్రాక్టర్ల అవి నీతి మనబతుకులు రోడ్ల పాలుచేస్తున్నాయి అనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. పాడైన రోడ్లకు మరమ్మతులు చేయాలన్న ఆలోచన అధికారులు చేయకపోవడం వలన నిత్యం ప్రమాదాల అంచుల్లో మనం ఉంటున్నాం.వీటన్నింటికి ఎవరు కారణం అధికారులా..? ప్రభుత్వ మా..? కడపజిల్లా పోరుమామిళ్ళ పట్టణం మొదలుకొని కడప జిల్లా సరిహద్దు వరకు ఉన్నబూరగమానుపల్లి వరకు ఏ నిమిషానికి ఏమి జరుగుతోందనే, ఎవరి ప్రాణాలు గాల్లో కలిశాయో అనేఉత్కంఠతను ప్రయాణికుల గుండెల్లోదాక్కొని ఉంటుంది. అడుక్కో మోకాటి లోతు గుంత ఏర్పడి పూర్తిగా దెబ్బతింది. కంకర, తారు లేచిపోయి రాళ్లుతెలి అందులోవెళ్తున్న ప్రయాణికుల అగచాట్లు నిత్యం కనిపిస్తూనే ఉన్నాయి. ఈరహదారి పై నిత్యం వేలవాహనాలు ప్రయాణం సాగిస్తుంటాయి. ఎందుకంటే నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఈరోడ్డు ఎప్పుడూ రద్దీగానే ఉంటుంది. అంతేగాదు అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతి నిత్యం ఏదో ఒక పనిమీద ప్రయాణిస్తుంటా రు. కానీ ఈ గుంతల్లో ఎగురుతుంటే ఉయ్యాలలో ఊపినట్లు హాయిగాజోల పాడినట్లు ఉండటంతో ఇవి కనిపించ డంలేదని ప్రజలు, ప్రయాణికులు మండిపడుతున్నారు. చినుకు పడితే చాలు మోకాటి లోతు గుంతలుపడుతున్నాయి.ఇది మొదటిసారి కాదు. ఎప్పుడు వాన వచ్చినా ఇంతే. రోడ్ల పైకి వాహనాలు రావాలంటే హడలి పోతున్నారు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయి, ఆసుపత్రిలో బెడ్లపై పడివున్న ఘటనలు అనేకం ఉన్నాయి. బస్సుల్లో ప్రయాణిస్తున్న వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీల పరిస్థితి వర్ణనాతీతంగాఉంటుంది. పోరుమా మిళ్ళ పట్టణంలో ఇష్టా రాజ్యంగా ఎక్కడ పడితే అక్కడ రోడ్ల విస్తరణ పేరుతో త్రవ్వి అరకొరగా డివైడర్స్ కట్టి అర్ధాంతరంగా వదిలి వేయడంతో చినుకుపడితే రోడ్లు పెద్ద చెరువును తలపించేలా మారిపోతుంది. అడ్డంగా గోతుల మాదిరిగా తీసిన పైపు లైన్ కాలువలు మోకాటి లోతుకు చేరుకొని ప్రాణసంకటంగా మార్చింది. ద్విచక్ర వాహనాలు నిత్యం కింద పడి ఆసుపత్రికి చేరుతున్నారు. బహుశా ఇక్కడ ఎవరైనా చనిపోయి నరకానికి వెళ్ళితే అక్కడ వేసేశిక్షలు పెద్దకష్టమేమీకాదు. ఇక్కడ నాలుగు కిలోమీటర్లు ప్రయాణించితే చాలు ఆకష్టాలు అంత కంటే ఎక్కువగానే ఉంటాయి. మూడు కిలోమీటర్లు ప్రయాణం ముల్లోకాలు కనిపించేవిధంగా చుక్కలు చూపిస్తుంది. గతుకుల రోడ్లపై ప్రయాణం చేస్తుంటే తాతలే కాదు వారి ముత్తాతలు కనిపిస్తారు. పాతికేళ్ల యువకుడు ఎందుకు పనికి రానంతగా నడుములు విరగ్గొట్టు కుంటున్నారు. నాలుగు నెలలకోసారి సర్వీసింగ్ చేయిం చుకోవాల్సిన వాహనాలు నెలకోమారు చేయించు కోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇక్కడ రోడ్ల భవనాలు శాఖ అధి కారులు ఉన్నారా..? లేరా..? అన్నది సందేహంగా మారింది.



### ఇంత దారుణమా...?

పోరుమామిళ్ళ పట్టణం మొదలు కొని అక్కలరెడ్డిపల్లి, వెంకటాపురం, బురగమానుపల్లి వరకు మోకాటి ఏర్పడిన గుంతలతో ప్రయాణికుల అగచాట్లు అన్నీ ఇన్ని కావు. ఏదొక ప్రమాదం పొంచి ఉండి ప్రయాణి కులప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. అడుగుకు ఒకగుంత అందులో వాహనాలు సర్కాస్‌ఫీట్లుతో అల్లాడిపోతున్నాయి. మరమ్మతులు చేసి ప్రయాణికులు ప్రాణాలు కాపాడాలి. **- పిడుగు మస్తాన్**

### రోడ్ల భవనాల శాఖ అనేది ఉందా..

రాష్ట్ర రాజధాని అమరావతికి వెళ్లే ప్రధాన రహదారిపై మోకాటి లోతులో గుంతలు ఉంటే రోడ్ల భవనాలు శాఖ ఉందా లేదా అనేది ప్రశ్నగా మారింది. ఉంటే ఎక్కడ ఉన్నారు?ప్రాణాలు పోతున్నా కనీసం రోడ్డును కూడా తొంగిచూడటం లేదు. జీతాలు వస్తున్నాయిలే అని ఇంట్లో ఉన్నారా? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులకు కనిపించక పరిస్థితులు వారికి లేనట్లు ఉన్నాయి. వెంకటా పురం దగ్గర చిన్న తటాకంలా మారిపోయిందన్నారు. ఇక్కడ హోటళ్ల నుండి నీళ్లు రోడ్లపైకి వదిలివేయడం ఇంకో కారణం. ఈరోడ్లపై గర్భిణి స్త్రీలు ప్రయాణిస్తే ఆసుపత్రికి కూడా వెళ్ల నక్కర లేదు. సులభంగా ప్రసవిస్తారన్నారు. తక్షణమే స్పందించి రోడ్లు మరమ్మతులు చేపట్టి కష్టాలను తీర్చాలని వారు డిమాండ్ చేశారు.



**- రవికుమార్**

# పదవీ విరమణ చేసినా ఆఫీసుని వదలని రెవిన్యూ సిబ్బంది

## అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న ఫిర్యాదుదారులు

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో పలువురు మూడు సంవత్సరాల క్రితం పదవీ విరమణ చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే రిటైర్డ్ అయినప్పటి నుండి కార్యాలయాని వదలకుండా తప్పుడు పనులు చేస్తూ తప్పుడు పనులకు సిద్ధహస్తులుగా పనిచేస్తూ కొంతమంది రైతులను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎంతోమంది రైతులు కో కోల్లలుగా ఫిర్యాదులు చేస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో కొంతమంది వీఆర్వోలు కొలతలు భూ సంస్కరణలు తెలియక వీరి ద్వారా తప్పుడు పనులు చేసి నగదును తీసుకుంటున్నారని రైతులు గత కొద్ది రోజులుగా విలేకరుల వద్ద వాపోతున్నారు. ముఖ్యంగా సర్వే డిపార్ట్మెంటు, వీఆర్వో డిపార్ట్మెంట్లు వీటిల్లో పలు రకాల తప్పుడు పనులు చేస్తున్నారని దీనిపై సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు దృష్టి సారించి కొంతమంది రైతులను విచారించి ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ఐదు గంటల వరకు విధులు ఉంటే వీరు మాత్రం దాదాపు రాత్రి 9 గంటల వరకు ఉండి పైన ఉన్న కార్యాలయంలోని సర్వే, రిటైర్డ్ విఆర్ఓ వ్యాపారం మాదిరిగా పోగు వేసుకుని రైతులతో బహిరంగంగానే పీడించి డబ్బులు దండుకొని, పెద్ద మొత్తాలలో వసూలు చేస్తున్నారని మండలంలో వారిపై భారీ చాలా ఆరోపణలు ఉన్నాయి. రిటైర్డ్ అయిన వ్యక్తులు ఈ కార్యాలయంలో పెత్తనం సాగించడం ఏంటని, ఎమ్మార్వో ఆఫీస్ లో అడగలేక విలేకరుల వద్ద మండలంలోని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై విచారణ చేపట్టి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# చిన్నమండెంలో బ్రాందీ షాప్ ప్రారంభం



చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండెములోని సినిమా థియేటర్ వెనక భాగాన ఆదివారం ఉదయం పది గంటల సమయంలో పల్లపు ఈశ్వరయ్య రవిచంద్రన్ ఆధ్వర్యంలో బ్రాందీ షాపును ఓపెనింగ్ చేయడం జరిగినట్లు వారు తెలిపారు వీరు కుటుంబ సమేతంగా వేదమంత్రాలు మధ్య పూజలు జరిపించి అనంతరం వైశ్రిత పేరు మీదుగా బ్రాందీ షాప్ పేర్లు పెట్టి ప్రారంభించినట్లు రవి చందన్ తెలిపారు ఈ కార్యక్రమంలో పల్లపు మహేష్ శ్రీనివాసులు కిషోర్ కుర్రపోతుల మహేష్ మరియు నాగమహేష్ సుశీలమ్మ మౌనిష తనవి శివరాజ్ చిన్న బండి మండలలోని గ్రామ గ్రామం ప్రజలు పాల్గొనడం జరిగింది వారు తెలిపారు

# పనిచేయని ఫ్యాన్లు.. పరేషానులో ప్రయాణికులు

## ప్రయాణికుల్లో తీవ్ర అసంతృప్తి – ఆర్టీసీ డిఎం దృష్టి సారించాలి

బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాం డ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం కోసం బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు అలంకారప్రాయంగా ఉన్నాయని పలువురు ప్రయాణికులు ఆరో పిస్తున్నారు.బద్వేల్ ఆర్టీసీ బస్టాండు నుంచి హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, నెల్లూరు, కడప, ప్రొద్దుటూరు, అనంతపురం వంటి మహానగరాలకు వెళ్లే ప్రయాణికులు ప్రతి రోజు వేలాది మంది ప్రయాణిస్తూ ఉంటారు. రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధికి మరియు ఆదాయం వనరులను సమకూర్చే ప్రయాణికులపట్ల అధికారులు సాదా సీదాగా వ్యవహరించడందారుణమన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో బస్టాండుకు వచ్చిన ప్రయాణికులు చంటి బిడ్డలతో వయసు మీరిన పెద్దలు తాము ప్రయాణించే బస్సుకోసం ఎదురుచూస్తూ కాస్తసేద తిర్చుకుందామని బస్టాండ్‌ఆవరణంలోని ఫ్యాన్ల కింద కూర్చుంటే అవి తిరగకపోవడంతో ఒక ప్రక్క ఇది మరోపక్క దోమలు అధిక శాతం ఉం డడంతో దోమలకుట్టడంవల్ల తీవ్రఅనారోగ్యానికి గురతామని ప్రయా ణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలోప్రయాణికులు బ స్టాండ్ ఆవరణంలో కూర్చోని ప్రయాణం చేయాలంటే నిరాశకు లోన వుతున్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారుల వద్ద వేల్లి ఫ్యాన్లు వేయాలని కోరినప్పటికీ వారునిర్లక్ష్యంగా పనిచేయడంలేదని సమా ధానం ఇస్తున్నారు. ప్రణికులు ఇబ్బందులు తెలిసిన తెలియనట్లు అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోక పోవడందారుణమని పలువురు ఆరోపిస్తున్నారు. అభివృద్ధిలో భాగంగా లక్షలరూపాయలు వేచింది ఆర్టీసీ బస్టాండును పునర్నిర్మాణం చేసినప్పటికీ ఆవరణంలో ప్రయాణికుల కోసం ఏర్పాటు



చేసిన ఫ్యాన్లు ఉపయోగించకుండా అలంకార ప్రాయంగా వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. అధికరులు కోసం ఏర్పాటు చేసుకున్న కౌంటర్లో మటుకు అధికారి ఉన్నాలేకున్నా నిత్యం ఫ్యాన్లు తిరుగుతూ దర్శనమిస్తాయి కానీ ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన ఫ్యాన్లు వేసేందుకు అధికారులు నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ డిఎం పర్య వేక్షించి ప్రయాణికుల ఇబ్బందులు గుర్తించి వారికి అసౌకర్యం కలి గించకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# మొక్కలు నాటుదాం... పచ్చదనాన్ని పెంపొందిద్దాం

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మొక్కలు నాటి తద్వారా పట్టణం లో పచ్చదనాన్ని పెంపొందిద్దామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. ఆదివారం 30,34 వార్డులలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జనసేన నాయకురాలు దారం అనిత, టిడిపి నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, దుబ్బిగాళ్ల భాస్కర్, తమ్మిశెట్టి రామకృష్ణ, మార్పూరి నాగార్జున బాబు, గౌస్ అజాం, బాబా, వెంకటేష్ ఆయ నకు ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా మొక్కలు నాటి వాటికి నీరుపోశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృక్షసంపద నానాటికీ తరిగిపోతోందని,దీంతో వాతావరణ కాలుష్యం అమాంతం పెరిగిపోయి మాన వాళికి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. విపరీతంగా చెట్లను నరికివేయడం సమాజానికి చేటు అని తెలిపారు. ఈ నేపథ్యంలో మదనపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఓ యజ్ఞంలా చేపట్టి పచ్చదనాన్ని పెంపొందించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో టిడిపి శ్రేణులు,పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

# ఆకాశ దీపం కార్యక్రమం





రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు స్థానిక పాతబజారులో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి బాలాలయంలో ఈరోజు, క్రోధి నామ సంవ త్సరం కార్తీకమాసం మొదటి సోమవారం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు సాయంత్రం 7 గంటలకి బాణలింగానికి (శివునికి) అన్నా భిషేకాన్ని నిర్వహించినము అన్నాన్ని పరబ్రహ్మం యొక్క స్వరూపమని పెద్దలు చెప్తారు, ఈ కార్తీకమాసంలో మహాదేవుడు పరమశివునికి అన్నాభిషేకం చేసిన మన మందరము, ఆయురారోగ్యలతో, సౌభాగ్యవంతులుగా ఉండగలమని ఆ దేవ దేవుని ఆశీస్సులు దీవెనలు పొందగలరని కోరుకుంటూ, ఈ కార్యక్రమంలో అందరూ హాజరు అవ్వడం జరిగినది. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

## శ్రీదేవి ఆసుపత్రిలో 9, 10న ఉచిత సంతాన సాఫల్య శిబిరం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని సొసైటీ కాలనీ నందు గల శ్రీదేవి ఆసుపత్రిలో ఈనెల 9,10 తేదీల్లో ఉచిత సంతాన సాఫల్య శిబిరం నిర్వహిస్తు న్నట్లు డాక్టర్ సంహిత మోటూరి తెలిపారు. ఆదివారం సొసైటీ కాలనీలోని ప్రముఖ డాక్టర్ శ్రీదేవి నివాస గృహంలో డాక్టర్ సంహిత మోటూరి ఈ ఉచిత సంతాన సాఫల్య శిబిరంపై విలేకరుల సమావేశంలో వివరాలు తెలియజేశారు. చెన్నై నగరంలోని ఫర్టిలిటీ సెంటర్,మదనపల్లి పట్టణంలోని శ్రీదేవి హాస్పిటల్ సంయుక్తంగా ఈనెల 9,10 తేదీల్లో సంతానం లేని దంపతులకు ఉచితంగా స్కానింగ్,వీర్య పరీక్షలు,కౌన్సిలింగ్ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.చెన్నైలోని 40 సంవత్సరాల అనుభవం ఉన్న అంతర్జాతీయ టెక్నాలజీతో అనుభవం ఉన్న స్పెషలిస్టులు, డాక్టర్లు ఈ వైద్య శిబిరానికి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సంతానం లేనివారు ఈ ఉచిత వైద్య శిబిరంకు హాజరై చెన్నై నగరం నుండి వచ్చే స్పెషలిస్టులు తెలిపే సూచనలు,సలహాలు పొందాలని సూచించారు. సంతానం ఎందుకు పుట్టలేదో డాక్టర్లు తల్లిదం డ్రులకు సూచిస్తారని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే వారికి పిల్లలు కలిగేలా చెన్నైలోని ఫర్టిలిటీ సెంటర్, మదనపల్లి శ్రీదేవి హాస్పిటల్ ద్వారా ప్రత్యేకంగా ట్రీట్మెంట్ ఇస్తున్నట్లు డాక్టర్ సంహిత మోటూరి వెల్లడించారు. మరిన్ని వివరాలకు 8639140686,7337040686 నెంబర్లకు సంప్రదించాలని ఆమె తెలియజేశారు.




## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన : సీఐ రమేష్



రామసముద్రం మేజర్ న్యూస్: రామసముద్రం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్‌ను ఆదివారం సీఐ కె రమేష్ తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డు లను పరిశీలించి పలు కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఐ రమేష్ మాట్లాడుతూ అసాంఘిక కార్యాక్రమాలకు పాల్పడినా, రౌడీయుజం ప్రోత్స హించిన ఉపేక్సించేది లేదని సీఐ హెచ్చరించారు. మండల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడేందుకు. పోలీస్ సిబ్బంది ముందుం టార న్నారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. జనజీవానికి ఆటంకాలు లేకుండా చూసేందుకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని కర్ణాటక సరిహద్దులోని చెక్ పోస్ట్ వద్ద ప్రత్యేక పోలీస్‌లను పెట్టామని సీఐ తెలిపారు. అక్రమ మద్యం, జూదం పై నిఘా ఉంచామన్నారు. కొత్త వ్యక్తుల రాకపోకలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టామని. ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్‌లపై ఉందన్నారు. ఈతనిఖీల్లో సీఐ కె.రమేష్‌తో పాటు ఎస్సై వెంకటసుబ్బయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్సై వెంకటసుబ్బయ్య,సీఐ రమేష్ కు వివరణ తెలియజేశారు.ప్రతిరోజు మా సిబ్బందితో కలిసి కర్ణాటక భార్డర్‌లో తనిఖీ నిర్వహించడం, గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమై గ్రామ ప్రజలు ఎలాంటి గొడవలు పెట్టుకోరాదని వారికి సలహాలు ఇస్తున్నామని సీఐకి తెలిపారు.

## ఘనంగా శివకుమార్ పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సభ




కడప సిటి, మేజర్‌న్యూస్: ఆర్అండ్‌బి ఎస్.ఈ. క్వాలిటీ కంట్రోల్ కడప సర్కిల్ ఎం. శివకుమార్ పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు మహోత్సవం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా జరిగింది ఇందులో వివిధ జిల్లాలకు చెందిన డీఈలు ఏఈలు పాల్గొని శివకుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను విద్యార్థి దశలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదివి కష్ట పడి ఉన్నత స్థాయికి చేరుకోవడం జరిగిందని చెప్పారు తను ఉన్నతికి తన తల్లి దండ్రులు,తన అన్న సహాయ సహకారాలు ఉన్నాయని చెప్పారు ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పని సరి అని ఉద్యోగంలో ఉన్నప్పుడు ఎలా విధులు నిర్వహించామనే ఆత్మ సంతృప్తి ఉందని చెప్పారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిషప్ డాక్టర్ గాలి బాలి జూబ్లీ వేడుకలు



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: కథోలిక పాలనాధికారి బిషప్ డాక్టర్ గాలి బాలి 40 సంవత్సరాల జూబ్లీ వేడుకలు స్థానిక మరి యాపురంలోని కెథిడ్రల్ చర్చిలో ఘనంగా జరి గాయి. ఇందులో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ సుశీల్ కుమార్ బిషప్ కు శాలువా కప్పి పూలదండలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా కతోలి కవిశ్వాసులు పెద్ద ఎత్తున హా జరై బిషప్‌కు శుభాకాం క్షలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో కడప జిల్లా కతోలిక కోశాధికారి ఫాదర్ సంబటూరు సురేష్, మరియపురం చర్చి విచారణ గురువు ఈరి మరియన్న అర్యోగ మాత చర్చి గురువు ఎం.డి ప్రసాద్ గ్రామ పెద్దలు ఎన్ విజయరాజు, బాలయ్య, జార్జ్, భాస్కర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు




చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నెల్లూరు అన్నమయ్య జిల్లా సరి హద్దు పోలీస్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు ముమ్మరమయ్యాయి స్థానిక ఎస్ఐ రఘురాం మాట్లాడుతూ నిబంధన లకు విరుద్ధంగా తాగి డ్రైవింగ్ చేయ డంగాని మైనర్ బాలురు డ్రైవింగ్ చేయకూడదని అలా డ్రైవింగ్ చేసినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఇసుక అక్రమ రవాణాను అరికట్ట డానికి అన్నమయ్య ఎస్పీ ఆదేశాల మేరకు ముమ్మరమైన తనిఖీలు చేయడం జరుగుతుందని ఎలాంటి అక్రమ రవాణా జరిగిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మితిమీరిన వేగం కూడా ప్రమాదకరమని ద్విచక్ర వాహనదారులు వాహనం డ్రైవింగ్ చేసే టప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని కోరారు పోలీస్ చెక్పోస్ట్ వద్ద అడుగడుగునా పటిష్టంగా తనిఖీలు చేయడం జరుగుతుందని తెలియ జేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.